ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.17.02.2026 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు , తయారీ నుండి ఆవిష్కరణ వరకు , ప్రాధాన్యతనిస్తూ తెలంగాణ ముందుకు సాగుతోందనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ప్రారంభమైన బయో ఆసియా సదస్సులో అన్నారు.
2. రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీని త్వరలోనే ప్రారంభిస్తామని పరిశ్రమలు , ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు.
3. అట్టడుగు స్థాయి నుంచి బిజెపి కార్యకర్తలకు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ మహాభియాన్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు.
4. జనగామ, తొర్రూర్ పురపాలక సంఘాలను కాంగ్రెస్ గెలుచుకుంది. ఇబ్రహీంపట్నం ఎన్నికపై హైకోర్టు స్టే విధించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రవర్తనా నియమావళిని ఈరోజు ఎత్తివేసింది.

**బయో ఆసియా -2026 ముఖ్యమంత్రి**

గత రెండు ఏళ్ళలో జీవవిజ్ఞాన రంగంలో సుమారు 73 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు తీసుకురావడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బయో ఆసియా 2026 సదస్సును ఈరోజు హైద్రాబాద్ హైటెక్స్ లో ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ... కొద్ది వారాల క్రితం దావోస్‌లో కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించినట్లు పేర్కొన్నారు. జీనోమ్ వ్యాలీని విస్తరించి , ప్రపంచ స్థాయి పరిశోధన , ఆవిష్కరణలకు “వన్-

బయో"ను తమ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందనీ ముఖ్యమంత్రి వివరించారు.

**బైట్ ... రేవంత్ రెడ్డి**

MSM/RNU

**బయో ఆసియా సదస్సు – శ్రీధర్ బాబు**

రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ యూనివర్శిటీని త్వరలోనే ప్రారంభిస్తామని పరిశ్రమలు , ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. అంకురాలను ఆవిష్కరణల స్థాయికి తీసుకెళ్లి లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల్లో ప్రపంచ దేశాలకు హైదరాబాద్‌ను రాజధానిగా తీర్చిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఈరోజు హెచ్ఐసీసీలో బయో ఆసియా సదస్సును ప్రారంభించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... భౌగోళిక, రాజకీయ, ఆర్థిక పరమైన మార్పుల నేపథ్యంలో సాంకేతికతను వినియోగిస్తూ రాష్ట్రాన్ని లైఫ్ సైన్సెస్ , పారిశ్రామిక రంగాల్లో ప్రపంచానికే మార్గదర్శిగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. ఈ రోజు ప్రారంభమైన బయో ఆసియా అంతర్జాతీయ సదస్సుకు పారిశ్రామికవేత్తల నుంచి భారీ స్పందన లభిస్తోందని మంత్రి తెలిపారు. వ్యాక్సిన్ తయారీ , ఔషధాల తయారీలో ఏఐ వంటి టెక్నాలజీని వాడుకుని ఆరోగ్య రంగాన్ని సామాన్యులకు అందుబాటులో తేవడమే తమ లక్ష్యమని చెప్పారు. హెల్త్ కేర్, ఏఐ డేటా సైన్సెస్ రంగాల్లో అమెరికా , ఇండోనేషియా వంటి పలు దేశాలకు చెందిన కంపెనీలు 1,700 కోట్ల రూపాయల పెట్టుబడులకు ముందుకు రావటం హర్షనీయమని అన్నారు.

బైట్ ... శ్రీధర్ బాబు

-MSM/RNU/HYD

**RAM CHANDER RAO:**

కీలకమైన ఛైర్మన్, మేయర్ స్థానాలను గెలవడం రాష్ట్రంలో బిజెపి బలం పెరగడానికి సంకేతమని ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. నారాయణపేట్ లో ఛైర్మన్ స్థానం దక్కించుకోవడానికి పాటుపడిన నాయకులు, కార్యకర్తలను అభినందించారు. భైంసా తమకు కంచుకోట అని ప్రకటించుకున్న వారి గర్వాన్ని అణిచి ఆ స్థానంలో విజయానికి పాటుపడిన వారందరిని అభినందిస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహాభియాన్ ముగింపు సభకు ఆయన అధ్యక్షత వహించారు.

DESK

**CM:**

నగర మౌలిక సదుపాయాలను పాలన వ్యవహారాలను మెరుగుపరచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగర అభివృద్ధి, మున్సిపల్ పరిపాలనపై ఈరోజు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. జంక్షన్ లలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో వంతెనలపై ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో స్కైవాక్స్ నిర్మించాలని ఆదేశించారు. ఆదాయాన్ని పెంచుకోవడానికి అక్రమంగా ప్రకటనల బోర్డులు ఏర్పాటు చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ప్రకటనలకు 10 శాతం బోర్డు స్థలాలను రిజర్వ్ చేయాలని ఆదేశించారు.

MSV

**JANGOAN:**

అత్యంత ఉత్కంఠ భరిత వాతావారణంలో కాంగ్రెస్ జనగామ, తొర్రూర్ మున్సిపాలిటీలను కైవసం చేసుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు సమాన ఓట్లు రావడంతో అధికారులు లాటరీ నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థులను విజేతలుగా ప్రకటించారు. జనగామలో మొత్తం 33 వార్డులకు గాను బీఆర్ఎస్ 13 చోట్ల గెలిచింది. ఇద్దరు స్వతంత్రుల మద్దతు, శాసనసభ్యుడు పల్లా

రాజేశ్వర్ రెడ్డి ఎక్స్ అఫిషియో ఓటు కలిపి బీఆర్ఎస్ కు మొత్తం ఓట్ల సంఖ్య 16కు చేరింది. కాగా, తన మిత్రపక్షమైన సిపిఎం, ఇద్దరు స్వతంత్రులతో కలిసి కాంగ్రెస్ కు కూడా 16 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ కు చెందిన భువనగిరి ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి ఎక్స్ అఫిషియో ఓటు కాంగ్రెస్ కు లాభించింది. ఫలితంగా అదికారులు లాటరీ వేయవలసి వచ్చింది. ఇలా ఉండగా, తొర్రూర్ లో మొత్తం 16 వార్డులకు గాను బీఆర్ఎస్ తొమ్మిది చోట్ల, కాంగ్రెస్ ఏడు చోట్ల గెలుపొందాయి. పాలకుర్తి శాసనసభ్యురాలు యశశ్విని రెడ్డి, వరంగల్ ఎంపి కడియం కావ్య ల ఎక్స్ అఫిషియో ఓట్లతో కాంగ్రెస్ కూడా 9 ఓట్లు వచ్చాయి. ఉభయ పక్షాలకు సమానమైన ఓట్లు రావడంతో అధికారులు లాటరీ నిర్వహించగా కాంగ్రెస్ కు చెందిన శ్రావణ్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు.

PTC, JGN/MBBD

**IBRAHIMPATNAM:**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక విషయంలో ఉత్కంఠ కొనసాగుతోంది. ఎల్లుండి గురువారం వరకు ఎన్నిక నిర్వహించరాదని హైకోర్ట్ స్టే ఆర్డర్ మంజూరు చేసింది. అయితే హైకోర్ట్ స్టే చేతికందే లోపే బీఆర్ఎస్ అభ్యర్థి టేకు సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. అయితే హైకోర్టు ఆదేశాలను అనుసరించి ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

DESK

**DORKAL:**

డోర్నకల్ లో మొత్తం 15 వార్డుల్లో 11 చోట్ల గెలుపొందిన కాంగ్రెస్ ఛైర్ పర్సన్ స్థానాన్ని కైవసం చేసుకుంది. నిన్న కోరమ్ లేకపోవడంతో వాయిదా పడిన ఎన్నిక ఈరోజు జరిగింది. కాంగ్రెస్ కు చెందిన కొండేటి రాజకుమారి ఛైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. జహీరాబాద్ లో స్వతంత్రులు, ఎంఐఎం మద్దతుతో యూనుస్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. సుల్తానాబాద్ లో బిరుదు కృష్ణ ఛైర్మన్ గా, పుష్పలత వైస్ ఛైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు.

DESK

**KAGAZNAGAR:**

కాగజ్  నగర్ లో కాంగ్రెస్ ఛైర్మన్ పదవిని దక్కించుకుంది. బీఆర్ఎస్ మద్దతుతో బిజెపి వైస్ ఛైర్మన్ పదవికి ఎన్నికైంది. నిన్న కోరమ్ లేకపోవడంతో వాయిదా పడిన ఎన్నికల ప్రక్రియను ఈరోజు ఎన్నికల అధికారి లక్ష్మీనారాయణ నిర్వహించారు. ఎక్స్ అఫిషియో సభ్యులతో కలిపి మొత్తం 32 ఓట్లకు గాను ఇద్దరు స్వతంత్రులు, ముగ్గురు బిజెపి సభ్యుల మద్దతు పొంది 16 ఓట్లతో కాంగ్రెస్ కు  చెందిన షాహీన్ సుల్తానా ఛైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. బిజెపి అభ్యర్థి కొత్తపల్లి అనితకు, మరొక అభ్యర్థి గజ్జెల లావణ్యకు సమానంగా 15 ఓట్ల వచ్చాయి. లాటరీ వేయగా అనిత బిఆర్ఎస్ మద్దతుతో వైస్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు.

PTC, ASF

**MEDAK:**

ప్రజలకు అవినీతికి తావులేని సుపరిపాలన అందించేందుకు కృషి చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొత్తగా ఎంపికైన గ్రూప్-1 అధికారులను కోరారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... ప్రజల ఆదరణ పొందాలంటే పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కీలకమని అన్నారు.

PTC, MDK

**MCC:**

ఎన్నికల దృష్ట్యా రాష్ట్రంలో జనవరి 27 నుంచి అమలులో ఉన్న ఎన్నికల ప్రవర్తన నియమావళిని రాష్ట్ర ఎన్నికల సంఘం ఈరోజు ఎత్తి వేసింది. ఫిబ్రవరి 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు అనంతరం నిన్న, ఈరోజు సభ్యుల ప్రమాణ స్వీకారం మేయర్, ఛైర్ పర్సన్ ఎన్నిక పూర్తైంది. దీంతో కోడ్ ను ఎత్తి వేశారు.

PN